# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల కుమ్రం భీం ఆసిఫాబాద్

బుధవారం 25 అక్టోబర్ 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు : 12

WEDNESDAY, OCTOBER 25, 2023 | PAGES


- ఉమ్మడి జిల్లాలో 1.53 లక్షల మంది రైతులకు లబ్ధి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొనడంపై కర్షకుల హర్షాతిరేకాలు



# కమలం కకావికలం

## బీజేపీలో పారాచూట్ నాయకులకే టికెట్లు

- ముందు నుంచి పార్టీ కోసం కష్టపడిన వారికి మొండిచేయి
- ప్రెస్‌మీట్‌లు పెట్టి మరీ బీజేపీ వైఖరిని ఎండగట్టిన ఆశావహులు

**భారతీయ జనతా పార్టీ(బీజేపీ)లో** అగ్గి రాజుకుంది. టికెట్ల పంచాయతీ ముదిరి పాకాన పడింది. ఇప్పటికీ పది నియోజకవర్గాలకు ఏడింటిని మాత్రమే ప్రకటించారు. ఇందులో ముథోల్, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో ఆశావహులు గళం విప్పుతున్నారు. ముథోల్ నియోజకవర్గంలో టికెట్ ఆశించిన రమాదేవి పదేండ్లుగా పార్టీ కోసం కష్టపడుతుంటే.. యేడాది క్రితం పార్టీలో చేరిన వారికి ఇవ్వడంపై కంటపడి పెట్టారు. బెల్లంపల్లిలో కూడా డమ్మీ అభ్యర్థి అమురాజుల శ్రీదేవికి టికెట్ ఇచ్చారని కొయ్యల ఏమాజీ ప్రెస్‌మీట్ పెట్టి ఆరోపించారు. అన్న వినోద్ గెలుపునకు తమ్ముడు వివేక్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారనే ప్రచారం జోరందుకుంది. అన్నకు పోటీ తగ్గించేందుకు బీజేపీ ఓటు బ్యాంక్‌తోపాటు, గతంలో తాను కాంగ్రెస్‌లో పనిచేసినప్పుడు తన వెంట ఉన్న కేడర్‌ను అన్న వైపు తిప్పేందుకు చక్రం తిప్పుతున్నారనే చర్చ నడుస్తోందని ఆరోపించారు. ఏదీ ఏమైనా బీజేపీ పోటీ ఇచ్చే పరిస్థితుల్లో లేదు. డిపాజిట్ దక్కుతుందని కూడా చెప్పలేని దుస్థితి ఉంది.

**- మంచిర్యాల, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

..మధ్యపేజీలో

### కేసీఆర్ సారే రావాలి..



*జైపూర్, అక్టోబర్ 24:* నాకు మా గ్రామ శివారులో రెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు సాయం పంట ఖర్చులకు ఉపయోగిస్తున్న. గతంలో పెట్టుబడులు వెళ్లకుంటే మస్తు తిప్పలయ్యేది. ఇప్పుడైతే సర్కారే పెట్టుబడికి పైసలిస్తున్నది. ఇగ ఈ సాయం మళ్లా పెంచుతరంట. మొన్ననే కేసీఆర్ చెప్పిండు. టీవీల చూసిన. పార్టీ మళ్లా గెలిస్తే ఎకరాకు ఏడాదికి రూ. 16 వేలు ఇస్తమన్నడు. మస్తు సంతోషమనిపించింది. సారే పెట్టుబడికి డబ్బులిస్తున్నడు. 24 గంటల కరెంటిస్తున్నడు. సాగు నీటికి ఢోకా లేకుండా చేసిండు. సారే పంటను కొంటున్నడు. ఇంత మంచిగ చేస్తున్న కేసీఆర్ సారును ఎవరు కాదనుకుంటరు. ఆయన ఉంటనే పేదోళ్లకు మంచి జరుగుతది.

**- గోనె లింగమ్మ, టేకుమట్ల**

## 'రైతు ఆత్మబంధు'వు బీఆర్ఎస్

# రూ.16,000

## ఏడాదికి ఎకరాకు 'రైతుబంధు' సాయం

**స్వతంత్ర భారతావనిలో** ఏ నాయకుడు ఊహించని, సాహసం చేయని పథకం ఏదైనా ఉందంటే అది 'రైతుబంధు'గా చెప్పొచ్చు. సువిశాల భాతరదేశంలో తెలంగాణ రాష్ట్రం మినహా ఏ రాష్ట్రం అమలు చేయని స్కీం. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ముందు వ్యవసాయం చేయాలంటే ఏడుపొచ్చేది. ఏ షావుకారి దగ్గరికో, వడ్డీ వ్యాపారి దగ్గరో అప్పు చేస్తే పంటంతా ఆయనకే ఇచ్చేయాల్సి వచ్చేది. అటువంటి పరిస్థితిలో సీఎం కేసీఆర్ రైతన్నకు పెట్టుబడి సాయం అందించాలని తలంచారు. మే 10, 2018 సంవత్సరం నుంచి ఇప్పటివరకు నిరంతరాయంగా కొనసాగిస్తూ వస్తున్నారు. ఐదున్నరేండ్లలో పదకొండు విడుతలుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా అందించారు. ప్రస్తుతం ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ.5 వేల చొప్పున యేడాదికి రెండు విడుతలుగా అంటే రూ.10 వేలు బీఆర్ఎస్ సర్కారు అందిస్తున్నది. దీనిని తాజాగా రూ.16 వేలకు పెంచుతామని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపర్చారు. మొదటి యేడాది రూ.12 వేలకు పెంచి.. ఐదేండ్లలో క్రమంగా రూ.16 వేలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. రైతును రాజుగా మార్చి.. రైతన్నల గురించి వినూత్న, విప్లవాత్మక, మహత్తర పథకాలను ప్రవేశపెడుతున్న సీఎం కేసీఆర్‌కు రైతన్నలు జేజేలు పలుకుతున్నారు.

**- మంచిర్యాల, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

.. మధ్యపేజీలో

.. లోపలి పేజీల్లో



మందమర్రిలో భక్తులతో కలిసి అమ్మవారి పల్లకీ మోస్తున్న విప్ బాల్క సుమన్



మందమర్రిలో రాంలీలా తిలకించేందుకు వచ్చిన ప్రజలు

## అంబరాన్నంటేలా దసరా సంబురాలు

- ఊరూరా ఘనంగా వేడుకలు
- భక్తిశ్రద్ధలతో శమీ , ఆయుధ, వాహన పూజలు
- ఆకట్టుకున్న 'రామ్‌లీల'లు
- పాల్గొన్న మంత్రి అల్లోల, విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమవారం దసరా సంబురాలు అంబరాన్నంటాయి. ఆలయాల్లో పూజలు చేశారు. భక్తి శ్రద్ధలతో శమీ పూజలు నిర్వహించారు. ఆయా పోలీస్ స్టేషన్లలో ఆయుధ, వాహనాల పూజ జరిపించారు. రాత్రివేళ నిర్వహించిన రాంలీలా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రావణుడి బొమ్మల దహనంతో వేడుకలు ముగిశాయి. నిర్మల్‌లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మందమర్రిలో విప్ బాల్కసుమన్, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, జోగు రామన్న పాల్గొన్నారు.





పువ్వల రాహిత్య(ఫైల్) తరాల సాత్విక(ఫైల్)

## బతుకమ్మ ఆడేందుకు వెళ్తుండగా..

- గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు బాలికలు మృతి
- జన్నారం మండలం చెక్కపెల్లి కుంటవద్ద రోడ్డు ప్రమాదం

..2లో